జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 19 | జూన్ | 2025 ◆ పేజీలు : 4



# బనకచర్ల పై ప్రత్యేక సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఏపీ చేపడుతున్న గోదావరి– బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును తీవ్రంగా ప్రతిఘటించాలనే ఉద్దేశంతో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. గోదావరి ట్రిబ్యునల్ తీర్పుతోపాటు రాష్ట్ర పునర్విభజన చట్ట నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ.. అధికార, విపక్ష ఎంపీలతో కలిసి చర్చించారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు






- 1912 కు ఫోన్ చేస్తే విద్యుత్ సమస్య పరిష్కారం
- 20 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు
- విద్యుత్ అంబులెన్స్ ల ఆవిష్కరణ, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించిన డిప్యూటీ సిఎం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, టీ.జి.ఎన్.పి.డి.సి.ఎల్.సిఎండి కె.వరుణ్ రెడ్డిలతో కలిసి విద్యుత్ అంబులెన్స్ లను ఆవిష్కరించి, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మ ల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వరదల సమయంలో ఎవరు ఊహించని వేగంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖలో పారదర్శకత తీసుకొని వచ్చిందని, విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు సమయం కేటాయిస్తామని అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ సరఫరా చాలా కీలకమని, మన దగ్గర నిరంతరాయ విద్యుత్ సరఫరా అన్ని వర్గాలకు అందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని, సాంకేతిక సమస్యలు, వాతావరణ పరిస్థితుల వల్ల విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినప్పుడు మరమ్మత్తు పనులు చేసే సమయంలో కార్మికులకు ప్రమాదాలు జరగకుండా తప్పని సరిగా భద్రతా చర్యలు పాటించాలని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ శాఖలో పనిచేసే లైన్ మేన్ నుంచి సీఎండి వరకు కోటి రూపాయల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని అన్నారు. కే.టి.పి.ఎస్. స్టేజి 7 వరకు, హైడల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మొత్తం గత ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన విద్యుత్ పాలసీ తీసుకొని వచ్చామని తెలిపారు. 2023 లో 15 వేల మెగావాట్ల విద్యుత్ పీక్ డిమాండ్ ఏర్పడిందని, 2025 మార్చి లో ఇది 17 వేల 162 మెగా వాట్లకు చేరుకున్నప్పటికీ ఎక్కడ విద్యుత్ కోతలు కాకుండా చూసుకున్నామని అన్నారు.2029–30 నాటికి 26 వేల మెగా వాట్ల, 2034–35 నాటికి 33 వేల 773 మెగా వాట్ల

మిగతా 2 లో... ▸

# తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేస్తాం

- మూడు రోజుల్లో 86.92 లక్షల ఎకరాలకు 5,215 కోట్లు రైతుల ఖాతాల్లో వేసాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జ్యోతి :** స్థానిక 9 రోజుల్లో 9,000 కోట్ల రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ చేసి తీరుతామని డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన మధిర నియోజకవర్గం బోనకల్ మండలం జానకిపురంలో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. ఈనెల 16న ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు సోదరులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తూ వస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1,49,39,11 కోట్ల ఎకరాలకు తొమ్మిది వేల కోట్లు జమ చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రైతు బీమా వంటి కార్యక్రమాలతో ప్రతి సంవత్సరం రైతుల కోసం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. పదేళ్లు పరిపాలించిన వారు వరి వేస్తే ఊరే అన్నారు, మేము

మిగతా 2 లో... ▸

# సిసి రోడ్లు పగుళ్లే పగుళ్ళు...

- 24 గంటలు గడవక ముందే నెర్రెలువారి దర్శనం
- వర్క్ సైట్ లో కనిపించని వర్క్ ఇన్స్పెక్టర్, సంబంధిత అధికారులు
- ఇష్టారాజ్యంగా సిసి రోడ్ల నిర్మాణం
- అటువైపు కన్నెత్తి చూడని అధికారులు
- ఉప ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు పొడుస్తున్న కాంట్రాక్టర్లు

**బోనకల్,జూన్ 18,(ప్రజాజ్యోతి):** బోనకల్ మండలంలో సీసీ రోడ్ల నిర్మాణం ఇష్టారాజ్యంగా సాగుతోంది,నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేస్తారు.. చేసిందే పనిగా చేసుకుంటుపోవడం.. సంబంధిత అధికారులు కనీసం అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆశయాలకు కాంట్రాక్టర్ తూట్లు పొడుస్తున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు, కోట్ల రూపాయాల పనులను మమ అన్పించి చేతులు దులుపుకోవడం ఇది బోనకల్ మండలం పరిధిలో జరుగుతున్న సీసీ రోడ్డు

**నిర్మాణ పనుల దుస్థితి.... నాణ్యత నామమాత్రమే**

బోనకల్ మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో ఈశాన్య రోడ్డు నిర్మాణం కోసం ఉప ముఖ్యమంత్రి సుమారు 88 లక్షల

మిగతా 2 లో... ▸



## తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి...)

వ్యవసాయాన్ని పండుగల మారుస్తున్నాం, సరిగ్గా వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చి వరి ఉత్పత్తి పెంచి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాం అన్నారు. వరితోపాటు ఇతర పంటల ఉత్పత్తి రాష్ట్రంలో గణనీయంగా పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.

## మంత్రి గడ్డం వివేక్ ని కలిసిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్18(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మగారాలు, భూగర్భ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని సెక్రటేరియల్ లో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమ యి దయానంద్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజక వర్గ అభివృద్ధికి సహకరించాలని, పలు సమస్యలపై ఆయనతో విన్నవించారు.

## పోడు సాగుదారులకు బ్యాంకు రుణాలు, సబ్సిడీ విత్తనాలు అందచేయాలి

- సిపిఎం పార్టీ పెనుబల్లి మండల కార్యదర్శి: గాయం తిరుపతి రావు



**పెనుబల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని బ్రామ్మాల కుంట గ్రామంలో బుధవారం పోడుసాగుదారుల ముఖ్యసమావేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాయం తిరుపతిరావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిరంతరం పేదల కష్టాలపై పోరాటం నిర్వహిస్తూ పాలకపక్షా ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించే పార్టీ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని, పోడు సాగుదారులకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. పోడు సాగు చేసుకుంటున్నా రైతులకు తక్షణమే బ్యాంకు రుణాలు ఇవ్వాలని, సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలని అగ్రికల్చర్ ఏవో కూడా పోడు సాగుదారులతో వ్యవసాయ ఉత్పత్తి రంగాలను పెంచే విధంగా జనరల్ బాడీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు గిరిజనుల అభివృద్ధికి తోడ్పడాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా పరిపాలన ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేవలం ప్రజల మధ్య విభజన తీసుకొస్తూ తన పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. రోజురోజుకీ నిత్యవసర ధరలు పెరిగిపోతున్నాయని ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం పెరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేసే నాయకులను దేశద్రోహులుగా ముద్రవేస్తూ నాయకులను జైలుకు పంపారని గుర్తు చేశారు. కార్మికులను పూర్తిగా వారి హక్కులను కాలరాసే విధంగా లేబర్ కోడ్ బిల్లును తీసుకొచ్చి కనీస వేతనాలు అమలు కార్మిక సంఘం పెట్టుకునే హక్కులను కాలరాస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తే దానిపైన కఠినమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తడికమల చిరంజీవి, రాజినేని మంగమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు పాపాయమ్మ, నల్లబోతుల భారతి, రోషమ్మ పుల్లమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు గణపతి, కృష్ణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

విద్యుత్ డిమాండ్ ఏర్పడుతుందని అంచనాతో విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని, లక్ష కోట్ల రూపాయల వరకు ఇప్పటికే సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ఎంఓయూ చేసుకున్నామని అన్నారు.బ్యాటరీ స్టోరేజ్ వంటి నూతన విద్యుత్ ఉత్పత్తి రంగాలను కూడా పరిశీలిస్తున్నా మని అన్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 11 వేల 500 కోట్ల చెల్లిస్తుందని అన్నారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కోసం ప్రజా ప్రభుత్వం 2293 కోట్లను విద్యుత్ శాఖకు చెల్లించిందని అన్నారు.ప్రతి సంవత్సరం అన్ని వర్గాలు కలిపి దాదాపు 14 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని అన్నారు. 1912 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తే విద్యుత్ అంబులెన్స్ వచ్చి మరమ్మత్తు పనులు పూర్తి చేస్తుందని, అంబులెన్స్ లో అవసరమైన సామాగ్రి, ఇంజనీర్, ట్రాన్స్ఫార్మర్ అందుబాటులో ఉంటాయని అన్నారు.ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,సామాన్యుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్ శాఖ పని తీరు కీలకమని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఆర్టిసి కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే కోటి రూపాయల బీమా వస్తుందని, విద్యుత్ శాఖలో కూడా ఈ పథకం అమలు అవుతుందని, మిగిలిన శాఖలలోని ఉద్యోగులకు కూడా ఇది అమలు చేయాలని అన్నారు.టీ.జి.ఎన్.పి.డి.సి.ఎల్.సిఎండి కె.వరుణ్ రెడ్డి మాట్లాడుతూ,గత సంవత్సరం సెప్టెంబర్ లో వచ్చిన వరదల సమయంలో ఖమ్మం సర్కిల్ పరిధిలో 30 కోట్ల రూపాయల మేర నష్టం జరిగిందని, విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనిచేసి వారం రోజులలో ప్రతి గ్రామంలో విద్యుత్



సరఫరా పునర్వ్యవస్థీకరించారని తెలిపారు.ఓవర్ లోడింగ్ సమస్య ఉన్న దగ్గర నూతన లైన్స్, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకున్నామని, వేసవి కాలంలో అత్యధికంగా డిమాండ్ వచ్చినప్పటికీ ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేసుకున్నామని అన్నారు.1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు విద్యుత్ అంబులెన్స్ దోహదపడతాయని, ప్రతి అంబులెన్స్ లో సిబ్బందితో పాటు అడ్వాన్సు టూల్ కిట్ అందుబాటులో ఉంటుందని అన్నారు.విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద భీమా అందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ప్రతి సిబ్బందికి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం ఎలక్ట్రికల్ సేఫ్టీ టూల్ కిట్లను విద్యుత్ సిబ్బందికి మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసాచారి, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు పగుళ్లే పగుళ్ళు...





(మొదటి పేజీ తరువాయి...)

రూపాయల నిధులను సీసీ రోడ్డు నిర్మాణం కోసం మంజూరు చేశారు, గతంలో వచ్చిన భారీ వర్షాలకు మెటల్ రోడ్డు దిగువ స్థాయిలో ఉండటంతో పూర్తిగా కొట్టకుపోయి గోతులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి,నూతన సీసీ రోడ్డు మంజూరు కావడంతో అధికారులు పరిశీలించి ఉప ముఖ్యమంత్రి సమక్షంలో వరద తాకిడిని తట్టుకునే విధంగా ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన మ్యాప్ ను ఆయనకు ప్రత్యక్షంగా చూపించడం జరిగింది,అనంతరం సదర్ కాంట్రాక్టర్ రోడ్డు పనులు ప్రారంభించినప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణంలో గండ్ర ఇసుక, అధిక మొత్తంలో డస్ట్ తగిన మోతాదులో సిమెంటు వేయకుండా మంగళవారం పోసిన రోడ్డు 24 గంటలు గడవక ముందే నెర్రెలు బారి దర్శనమిస్తుంది, దీనిని గమనించిన స్థానికులు గ్రామ కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకురావడంతో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిట్టల నాగేశ్వరరావు, ఉసికల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉసికల సురేష్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేగల వేలాద్రి లు సంయుక్తంగా కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పాలనను స్వయంగా పరిశీలించారు, నిర్మాణ పనులు జరుగుతున్న క్రమంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పనులు చేయాల్సి ఉండగా అక్కడ వర్క్ ఇన్స్పెక్టర్ ఇతర ఏ అధికారులు లేకుండా కేవలం కూలీలు మాత్రమే సిసి రోడ్డు నిర్మాణ చేస్తున్నట్లు గుర్తించారు, వెంటనే పంచాయతీరాజ్ అధికారులకు ఫోన్ చేసి పనులు జరుగుతున్న తీరును వివరించారు, నాణ్యత ప్రమాణాలు లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడం సరైన పద్ధతి కాదని అధిక మోతాదులో డస్ట్ మెటీరియల్ వాడుతున్నారని దానిని వాడకుండా ఎస్టిమేట్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు,లేనియెడల ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు, స్పందించిన అధికారులు వెంటనే వర్క్ ఇన్స్పెక్టర్ను పంపించి డస్ట్ ని వేయకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. వరద తాకిడి ఎక్కువగా ఉండడంతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు నాణ్యత ప్రమాణాల్లో తేడా లేకుండా చేపట్టాలని,ఒకవేళ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే అది ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చెడ్డ పేరు వస్తుందని వారు తెలిపారు.

### అధికారుల పర్యవేక్షణ కొరవడడం:

రోడ్ల నిర్మాణ పనులను అధికారులు సరిగ్గా పర్యవేక్షించడం లేదని,దీంతో పనులు నాణ్యత లేకుండా పనులు జరుగుతున్నాయని వారు అంటున్నారు.

### నిబంధనలు పాటించాల్సిందే.. మొండితోక నవీన్ కుమార్,ఏఈ , (పంచాయతీరాజ్)

నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారని అన్నారు,సదర్ కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే.తగిన మోతాదులో ఇసుక సిమెంట్ కంకర వాడాలని అందులో డస్ట్ వాడొద్దని కాంట్రాక్టర్ ను ఆదేశించాం,రోడ్డు పనులపై త్వరలో పర్యవేక్షణ చేస్తాం.నాణ్యత ప్రమాణాల్లో తేడా వస్తే సహించేది లేదనీ అన్నారు.

## విశ్రాంతి భవనం కోసం మంత్రి తుమ్మలకు వినతి... ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జూన్18( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సెక్రటేరియల్ లో ఆయనను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కల్లూరు మార్కెట్ యార్డ్ నూతన విశ్రాంతి భవనం కావాలని ఆయనకు విన్నవించారు. విన్నవించిన వెంటనే అతి త్వరలో అనుమతులు ఇస్తానని, మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి తుమ్మలకు అభినందనలు తెలియజేశారు.



# మెరుగైన విద్యుత్ సేవలకు రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్, ఫాల్ట్ పాసెజ్ ఇండికేటర్స్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- విద్యుత్ సరఫరా ట్రిప్పను త్వరగా గుర్తించి, వెను వెంటనే మరమ్మత్తులు.
- విద్యుత్ సంస్థల్లో ఆధునిక టెక్నాలజీ వినియోగం.. రాష్ట్ర విద్యుత్ చరిత్రలో కీలక ఘట్టం.
- మధిర నియోజకవర్గం జానకిపురం సబ్ స్టేషన్ లో ప్రారంభించిన డిప్యూటీ సీఎం.





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు సరఫరా, అంతరాయం ఏర్పడితే వెను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేసేందుకు రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్ సిస్టం (TRFMS), ఫాల్ట్ పాస్ ఏజ్ ఇండికేటర్స్ (FPI) లు ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం జానకిపురం సబ్ స్టేషన్ లో ఆర్టీఎఫ్ఎంఎస్ , ఎఫ్ పి ఐ వ్యవస్థలను, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ ఆధునిక పరిజ్ఞానాన్ని ఎన్పిడిసిఎల్, ఎస్పీడిసిఎల్ రెండు సంస్థల పరిధిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. ఎక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయిందో కంప్యూటర్ ద్వారా గుర్తిస్తారని, ఎన్పిడిసిఎల్, ఎస్పీడిసిఎల్ కార్యాలయంలోని డాష్ బోర్డు ద్వారా కూడా రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సమస్య ఏర్పడినా గుర్తించే అవకాశం ఈ ఆధునిక వ్యవస్థల ద్వారా వీలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్ సిస్టం అనేది సబ్ స్టేషన్లలోని ఫీడర్ల పర్యవేక్షణ, నియంత్రణ, రక్షణ మరియు రియల్ టైం ప్రాతిపదికన సమాచారాన్ని తీసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన ప్రతి సమాచారం కంప్యూటర్ ఆధారితంగా నమోదు అవుతుందని తెలిపారు. ఈ వ్యవస్థ వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా ఎక్కడైనా విద్యుత్ సరఫరా లో సమస్య ఏర్పడితే విద్యుత్ సిబ్బంది వేను వెంటనే ప్రతిస్పందించేందుకు సహకరిస్తుందని వివరించారు. మొదట రాష్ట్రంలోని 100 సబ్ స్టేషన్లలో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇకపోతే మరో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఫాల్ట్ పాసెజ్ ఇండికేటర్ అనేది విద్యుత్తు సరఫరా లో సమస్యను అతి త్వరగా గుర్తించడానికి, ఏ ప్రాంతంలో సమస్య ఏర్పడిందో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఈ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని గుర్తించే సమయం గననీయంగా తగ్గుతుందని తెలిపారు. విశ్వసనీయతను మెరుగుపరచడానికి, విద్యుత్ సరఫరాను అతి త్వరగా పునరుద్ధరించడంలో సహాయపడుతుందని తెలిపారు. మొదటి దశలో 25 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవైన 33కెవి & 11కెవి ఫీడర్లలో లోపాలను త్వరగా గుర్తించి సరఫరాను పునరుద్ధరించడానికి 1000 ఎఫ్పిఐ లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పనులకు పంచాయతీ ట్యాంకర్

- గుట్టు చప్పుడు కాకుండా నడుపుతున్న పంచాయతీ కార్యదర్శి
- ప్రశ్నించిన వారిపై విడ్డూరంగా సమాధానమిస్తున్న సదరు పంచాయతీ కార్యదర్శి
- సదరు పంచాయతీ కార్యదర్శి పై అధికారులు చర్యలు తీసుకునేనా?






**బోనకల్,జూన్ 18,(ప్రజాజ్యోతి) :**గ్రామీణ పల్లెలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వ సంకల్పానికి కొందరు పంచాయతీ కార్యదర్శులు నీరు కారుస్తున్నారు.గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డుకు తరలించడంతోపాటు,హరితహారం,పల్లె ప్రకృతి వనం లాంటి మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్, ట్యాంకర్లు ను నేడు ప్రైవేట్ పనులలో బిజీగా ఉన్నాయి. గ్రామ పంచాయతీ నిధులతో కొన్న ట్రాక్టరే కదా అని కొందరు తమ సొంత ట్రాక్టర్‌లా భావిస్తున్నట్లుంది. మేము ఏమి చేసినా నడుస్తుంది అనే కొందరు పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వ వనరులను ఉపయోగించి సొమ్ము చేసుకునే ప్రయత్నం,కొంత బంధుప్రీతి చూపిస్తున్న సంఘటన బుధవారం బోనకల్ మండలంలో చోటుచేసుకుంది.బోనకల్ మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామ పంచాయతీ ట్యాంకర్ ప్రైవేట్ వ్యక్తుల పనులకు ఇష్టారాజ్యంగా మారింది. మండల కేంద్రంలోని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇళ్లు నిర్మాణం చేస్తున్నాడు.అయితే ఆ నిర్మాణానికి కావాల్సిన నీటిని తరలించేందుకు గత రెండు రోజులుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ట్యాంకర్ ను సమకూర్చడం జరిగింది.మండల పరిషత్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఈ తంతు జరుగుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి.తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధుల నుంచి నెలవారీగా ఈఎమ్ఐ రూపంలో లోన్ చెల్లించి తీసుకున్న గ్రామ పంచాయతీ ట్యాంకర్ మాత్రం బయట ప్రైవేట్ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోయారు.ఖర్చు ఏమో గ్రామ పంచాయతీపై రాసి లబ్ధి మాత్రం పంచాయతీ కార్యదర్శి పొందుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి, ఇదే విషయమే ప్రశ్నించిన స్థానికులతో మీకు చెప్పాల్సిన అవసరం లేదు ఉన్నతాధికారులతో నేను మాట్లాడుకుంటా అంటూ విడ్డూరంగా సమాధానం చెప్తున్నట్లు వారు తెలిపారు, ఈ విషయంలో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.లేనియెడల జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. మండల పంచాయతీ అధికారి వివరణ:పెద్దబీరవల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవేట్ పనులకు పంచాయతీ ట్యాంకర్ ను పెడుతున్నట్లు ఫిర్యాదు రూపంలో తమ దృష్టికి వచ్చినట్లు మండల పంచాయతీ అధికారి వివిఎస్ శాస్త్రి తెలిపారు,గ్రామ పంచాయతీ ట్రాక్టర్, ట్యాంకర్లను ప్రైవేట్ పనులకు ఉపయోగించడం ద్వారా అవినీతికి పాల్పడినట్లవుతుందనీ విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ వెంకటస్వామికి ఆర్థిక శుభాకాంక్షలు

- మాల మహానాడు అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బుధవారం మాల జాతి ముద్దుబిడ్డ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా నాయకులు నిస్వార్థ ప్రజా సేవకులు ప్రతినిత్యం పేదల కోసం పరితపించే నాయకులు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల ఉపాధి శాఖ మత్యులుగా ప్రమాణస్వీకారం స్వీకారం చేసీ పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ ఈ సందర్భంగా మూడుసు జాకబ్ ప్రతాప్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల కోసం పరితపించే నాయకులు అనునిత్యం పేదల మధ్య లో ఉంటూ పేదల బాధలు తెలుసుకొని వారి కోసం పోరాడే మానవత్వం చాటుకున్న మనిషిగా ఇలాంటి పదవులు ఎన్నో అవరోహదించి మునుముందుకు సాగు తూ ఎన్నో పదవులు స్వీకరించాలని నా మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

## నూతన టెక్నాలజీతో విద్యుత్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు


- హర్షం వ్యక్తం చేసిన బీపీ నాయక్





**బోనకల్,జూన్ 18,(ప్రజాజ్యోతి ) :**రాష్ట్ర విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సరికొత్త టెక్నాలజీతో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన ఉప ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి కాంగ్రెస్ నేత బీపీ నాయక్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.విద్యుత్ సంస్థలో ఆధునిక టెక్నాలజీ వినియోగంతో రాష్ట్ర విద్యుత్ చరిత్రలో ఇది మరో కీలక ఘట్టమని అన్నారు. మధిర నియోజకవర్గం బోనకల్ మండలం జానకీపురం సబ్‌స్టేషన్‌లో ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్స్ మరియు రియల్ టైమ్ ఫీడర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.ఈ వ్యవస్థలు టీజీ ఎన్పీడీసీఎల్ మరియు టీజి ఎస్ ఎస్ పిడిసిఎల్ వంటి విద్యుత్ సంస్థలలో ఆధునిక సాంకేతికతను అవలంబించి,విద్యుత్ సరఫరా, వినియోగం,డౌన్‌టైమ్ సమస్యలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించడానికి ఉపయోగపడతాయని బీపీ నాయక్ తెలిపారు.ట్రాన్స్‌మిషన్ లైన్‌ల హెల్త్ చెక్ పనితీరును రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు అధునాతన బాట్‌లను, అలాగే ఆటోమేటిక్ డిటెక్షన్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్నారు.ఇవి ఫీడర్‌లోని దెబ్బతిన్న లేదా తప్పిదంగా ఉన్న భాగాలను స్వయంచాలకంగా గుర్తించి,వేగవంతమైన మరమ్మత్తులకు దోహదపడతాయని ఆయన వివరించారు. ఈ సాంకేతిక మార్పులు విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నాయని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బీపీ నాయక్ ఆకాంక్షించారు,ఈ సాంకేతిక ఆవిష్కరణలు రాష్ట్ర విద్యుత్ శాఖలో సమర్థవంతమైన సరఫరా మరియు నిర్వహణకు దోహదపడుతున్నాయని, భట్టి విక్రమార్క నాయకత్వంలోనే ఈ మార్పులు సాధ్యమయ్యాయని బీపీ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ ను వీడి హస్తం గూటికి చేరిన నరోత్తమ రెడ్డి



**బోనకల్,జూన్ 18,(ప్రజాజ్యోతి ) :** బోనకల్ మండలం బ్రహణపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది ఆ పార్టీ సీనియర్ నేత గాదె నరోత్తమ రెడ్డి బుధవారం మధిర క్యాంపు కార్యాలయంలో రాష్ట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు,ఈ సందర్భంగా నరోత్తం రెడ్డి మాట్లాడుతూ మధిర నియోజకవర్గం రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో పల్లెలు ఆహ్లాదకరంగా మారుతున్నాయని ఆయనకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ నీ వీడి కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు. పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ జడ్పీటీసీ సుధీర్ బాబు. శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ నెహ్రు బ్రహణపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దప్రోలు సైదులు,మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరావు,బాబు, అచ్చయ,రామ రావు తదితరుల పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సు కోసమే రెవెన్యూ సదస్సులు

- **మండల డిప్యూటీ తహసిల్దార్ జి సుధీర్.**
- **మహమ్మదాపురం లో రెవెన్యూ సదస్సులో 181 దరఖాస్తులు.**



**తిరుమ లాయ పాలెం, జూన్ 18, ప్రజా జ్యోతి :** రైతుల శ్రేయస్సు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం–2025 తీసుకువచ్చిందని మండల డిప్యూటీ తహసిల్దార్ జి సుధీర్ అన్నారు. తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందన్నారు. రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ భూమి సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలన్నారు. మండలంలో మహమ్మదాపురం తో పాటు కాకరవాయి, ఏనకుంట తండా, సోలిపురం, శుద్ధ వాగు తండా, మంగలి బండ తండా, రఘునాధపాలెం, జుపడ, బీరోలు, హస్నాబాద్, పాతర్లపాడు వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిగినట్లు తెలిపారు. మహమ్మదాపురం రెవెన్యూ సదస్సులో 181 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని ఆన్లైన్లో పొందుపరిచినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులకు త్వరలోనే ప్రభుత్వం పరిష్కారం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల గిర్ధ వార్ జె. లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్స్ రాధిక, జోష్ణ, రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రావు, ఓ.ఎస్. సత్యనారాయణ పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రూ. 250 కోట్ల 67 లక్షల రైతు భరోసా నిధులు జమ జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక రైతుల ఖాతాల్లో 250 కోట్ల 67 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 2 లక్షల 88 వేల 151 మంది రైతులకు 250 కోట్ల 67 లక్షల 89 వేల 542 రూపాయలను రైతు భరోసా వానాకాలం–2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.

# ఊరికో బస్సు ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నాం

- **డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
- **గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన ఆర్టీసీ రూట్ లను ప్రతిపాదించాలి**
- **మహిళల ఉచిత బస్సు ప్రయాణం కొరకు ఆర్టీసీకు 6210 కోట్ల చెల్లింపు**
- **మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన నూతన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఊరికో బస్సు ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 1987 లో మొదలైన మధిర డిపో అంచెలంచెలుగా ఎదిగిందని అన్నారు. 1978 లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఊరికి ఒక బస్సు ఇంటికి ఒక దీపం అనే స్లోగన్ తో ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అన్నారు.ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, గత పాలకుల వివక్షను అధిగమిస్తూ నేడు ఆర్టీసీ బాగు పడుతుందని అన్నారు. సామాన్యులకు రవాణా సౌకర్యం కల్పించే వేదిక ఆర్టిసి మాత్రమేనని అన్నారు.10 సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిందని, రవాణా శాఖ మంత్రివర్యులు చేసిన కృషి ఫలితంగా నేడు లాభాల బాట పట్టిందని అన్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఆర్టీసీ బస్సులలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 6210 కోట్ల రూపాయలను మహిళల బదులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అన్నారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా మధిర పట్టణంలో ఆధునిక వసతులతో బస్టాండ్ నిర్మించేందుకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రికు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు.డీజిల్ తో నడిచే బస్సుల నుంచి ఎలక్ట్రిక్ బస్సులకు క్రమ పద్ధతిలో ప్రభుత్వం మారుతుందని, మహిళా సంఘాల ద్వారా 600 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అద్దెకు అప్పగించి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు.మధిర పట్టణంలో భవిష్యత్తులో అవసరమైన నూతన బస్సులను ఇక్కడి డ్వాక్రా సంఘాల ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన బస్సు రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు.ఆర్టీసీ బస్సు స్టాండ్ లలో రూఫ్ టాప్ పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మధిర పట్టణంలో బస్టాండ్ రికార్డు సమయంలో పూర్తి చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.కార్యక్రమంలో రవాణ, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 1987 లో 4 బస్సులతో ప్రారంభమైన మధిర బస్ స్టాండ్ నేడు 70 బస్సుల స్థాయికి చేరిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. గత పాలకుల హయాంలో నూతన బస్సు కొనకుండా, ఆర్.టి.సి. ఆర్థికంగా చాలా నష్టపోయిందని అన్నారు.మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు మరోసారి డిమాండ్ పెరిగిందని, నూతన బస్సులు మహిళా సంఘాల ద్వారా కోనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెల దాదాపు 300 కోట్ల రూపాయలు ఆర్టిసికు మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం చెల్లిస్తున్నదని అన్నారు.ఆర్టీసీలో నూతన బస్సులు కొనుగోలు చేయడమే కాకుండా బస్టాండ్ వంటి సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి కార్మికుల కృషి ఫలితంగా ప్రతిరోజు లక్షల మంది గమ్యస్థానం చేరుకుంటున్నారని, ఖమ్మం జిల్లాలో రోజూ రెండు లక్షలకు పైగా ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నారని, లక్షా 32 వేల మంది మహిళలు ఉంటారని అన్నారు .గ్రామీణ ప్రజలకు లైఫ్ లైన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అని, మధిర పట్టణంలో 10 ప్లాట్ ఫాం, వెయిటింగ్ రూమ్, టాయిలెట్స్ వంటి ఇతర సదుపాయాలతో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.అనంతరం డిప్యూటి సీఎం, మంత్రులు బస్సులను ప్రారంభించి ప్రయాణికుల సీట్లలో కూర్చొనీ కొద్ది దూరం ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, కరీంనగర్ జోన్ టిజిఎస్ ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, ఆర్టీసీ ఇంజనీరింగ్ అసెట్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరుకుపల్లి వెంకన్న, ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ అజ్మీరా సరిరాం, ఆర్టీసీ చీఫ్ సివిల్ ఇంజనీర్ జోగు భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యం

- **బిజెపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ**

**తిరుమలాయపాలెం, జూన్ 18, ప్రజా జ్యోతి :** దేశ అభివృద్ధి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారా యణ తెలిపారు నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పాలన అందించిన విశేష సేవలను వివరిస్తూ సూపరిపాలన సంకల్ప సభ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించబడింది. కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చి 11 సంవత్సరాలనుండి దేశంలో అనేక అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు దేశంలో అవినీతి రహిత పాలనా గ్రామాలలో ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన ద్వారా సి సి రోడ్ల నిర్మాణం, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వైకుంఠ ధామాలు, రైతు వేదికల నిర్మాణం, గ్రామాల లో నర్సరీలు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా పేదలకు ఉచిత రేషన్, స్వచ్ఛ భారత్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి చేశారు అన్నారు. సభ అనంతరం అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి నరేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస రెడ్డి, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, మండల నాయకులు గుండా గోవర్ధన్, మెట్టు ఆంజనేయులు, వీరభద్రం, వెంకట్రాం, బిక్షం, బూత్ అధ్యక్షులు వినోద్, హనుమా, కృష్ణయ్య, అనిల్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

